


బుధవారం | 8 | ఏప్రిల్ | 2026 ♦ పేజీలు : 5

# కారేపల్లి అటవీ రేంజ్ పరిధిలో కలప ట్రాక్టర్ తనిఖీ

♦ అటవీ యేతర జాతులుగా గుర్తింపు.




**కారేపల్లి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:** కారేపల్లి అటవీ రేంజ్ పరిధిలో విధుల్లో భాగంగా అటవీ సిబ్బంది మంగళవారం సాధారణ గస్తీ నిర్వహిస్తుండగా, అందిన ముందస్తు సమాచారం మేరకు నిర్మల హైస్కూల్ పరిసర ప్రాంతాల్లో కలపతో వెళ్తున్న ఒక ట్రాక్టరును అటవీ శాఖ అధికారులు నిలిపివేశారు. అనుమానాస్పదంగా కనిపించిన సదరు ట్రాక్టరును తదుపరి విచారణ నిమిత్తం కారేపల్లి రేంజ్ కార్యాలయానికి తరలించారు. రేంజ్ అధికారి సమక్షంలో ట్రాక్టరులోని కలపను అటవీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఆ కలప తుమ్మ, నిద్ర గన్నేరు, నేరేడు

మిగతా 2 లో...




# ప్రతి ఒక్కరి ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది

- మాతృ మరణాలు , శిశు మరణాలు ను సున్నాకి చేరేలా కృషి చేయాలి
- ఫోన్ స్క్రీన్ టైం గణనీయంగా తగ్గించాలి
- శారీరక దృఢత్వంతో మానసిక ఆరోగ్యం మెరుగు
- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ప్రతి ఒక్కరి ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా అతిపెద్ద సంపద ఆరోగ్యమని, ఆరోగ్యం లేకుండా కోట్ల సంపద ఉన్నా ఉపయోగం లేదని తెలిపారు. వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది మానవాళి బాధలను తగ్గించే గొప్ప సేవలో ఉన్నారని, సమాజంలో వారికి విశేష గౌరవం ఉందని అన్నారు. టెక్నాలజీ పెరుగుతున్నప్పటికీ, వైద్య రంగంలో అభివృద్ధి శాస్త్రీయ పురోగతికి ప్రధాన ప్రమాణమని తెలిపారు. శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం ఇవన్నీ సమానంగా ముఖ్యమని తెలిపారు. ప్రస్తుతం ఒంటరితనం పెద్ద సమస్యగా మారిందని, సామాజిక

మిగతా 2 లో...



# సత్తుపల్లి మున్సిపాలిటీ అవినీతి పరులకు ఉచ్చు బిగిస్తుందా...???

ఎవరి ప్రయత్నాలు హడావుడిలో వాళ్ళు...

నేను ఇరుక్కుంటే మొత్తాన్ని ఇరికిస్తాను ఓ ఉద్యోగి గాథ

- ఒక్కొక్కరు యాంటీ స్పేటరి బెయిల్ కోసం పోరాటం
- తవ్విన కొద్దీ బయటికి వస్తున్న అవినీతి 15 నుంచి 20 కోట్లు

**సత్తుపల్లి ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి):** తవ్విన కొద్దీ అవినీతి బయటికి వస్తూనే ఉంది, ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించిన తర్వాత సుమారు 15నుండి 20కోట్లు స్కాం జరుగుతుందని, గత 8 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలు వరకు అవినీతిని బయటికి తీసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మున్సిపల్ సిబ్బంది లంచం ఇస్తే ఎలాంటి పని చేయటానికైనా వెనకాడరు అని నిరూపించారు సత్తుపల్లి మున్సిపాలిటీ. ఒక ఇంటికి లక్ష రూపాయలు ఇంటి పన్ను వస్తే వీళ్ళ ఇష్ట రాజ్యంగా నాకు ఒక 20 వేలు ఇవ్వండి మీకు 40 వేలకు

మిగతా 2 లో...

# గ్యాస్ బండల కోసం నిరీక్షణ..!

- పోలీసుల పహారా నడుమ పంపిణీ




**నేలకొండపల్లి, ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :** గ్యాస్ బండలు పంపిణీ ప్రక్రియ రోజు రోజు కు ఉద్రిక్తతంగా మారుతుంది. చివరకు పోలీసులు పహారా నడుమ గ్యాస్ బండలు పంపిణీ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్యాస్ బండలను మంగళవారం పంపిణీ ప్రక్రియ ను చేపట్టారు. కాగా ఏజెన్సీ వారికి కేవలం 60 బండలు మాత్రమే వచ్చాయి. బుకింగ్ చేసుకున్న వారు దాదాపు 200 మంది వినియోగదారులు చేరుకున్నారు. పంపిణీ ప్రక్రియ కు ఇబ్బందిగా మారటంతో వినియోగదారులు ఎండ తీవ్రత కు తట్టుకోలేక అగ్రహాం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా ఏజెన్సీ కార్యాలయం లోకి చోరబడటంతో ఉద్రిక్తతంగా మారింది. ఆరుపులు, కేకలు, తోపులాట మధ్య 'గందరగోళంగా మారింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు

మిగతా 2 లో...

# కాలువ లో చిక్కుకున్న గోవును రక్షించిన రాణా

- రాణా ధైర్య సాహసాలను ప్రశంసించిన గ్రామస్తులు



**కల్లూరు, ఏప్రిల్ 07: ప్రజా జ్యోతి** మానవత్వం ఇంకా సజీవంగా ఉందని నిదర్శనంగా నిలిచిన సంఘటన మండల కేంద్రము రఘునాథ బంజర గ్రామలో చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు సాగర కాలువలో పడిపోయి ప్రాణాపాయంలో ఉన్న గోవును సురక్షితంగా బయటికి తీసిన గ్రామ సర్పంచ్ భర్త రాణా ధైర్యసాహసం స్థానికులను కట్టిపడేసింది. వివరాల్లోకి వెళితే కాలవలో చిక్కుకుని ఉన్న గోవును గమనించిన రఘునాథ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుక్క రాణా క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి కాలవలోకి దూకి గోవును రక్షించే ప్రయత్నం చేయగా భయంతో దగ్గరకు రానీయకపోవడంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర ఈదుకుంటూ ఇరువైపులా సైడ్ వాల్స్ ఉండటంతో పరిస్థితి క్లిష్టంగా మారినా, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాణా

మిగతా 2 లో...

## గ్యాస్ బండల కోసం నిరీక్షణ..!



(మొదటి పేజీ తరువాయి...)

ఘటనా స్థలం కు చేరుకుని వినియోగదారులను బయటకు పంపించారు. రోజుల తరబడి గ్యాస్ బండల కోసం వస్తున్నామని ఇంకెన్నాళ్లు తిరగాలని నిర్వహాకులు, పోలీసుల తో వాగ్వివాదం కు దిగారు. పోలీసులు 60 బండలకు సంబంధించిన గ్యాస్ పుస్తకాలను తీసుకుని ఒక్కొక్కరిని పేర్లు పిలిచి వీరు మాత్రమే ఇక్కడ ఉండాలని...మిగతా వారు అంతా వెళ్లాలని ఆదేశించారు. దీంతో వినియోగదారులు తాము ఇంకా ఎంత కాలం తిరగాలని వాదన 'కు దిగారు. ఏఎస్సై లతీఫ్ షరీఫ్ ఆందోళనకారులతో చర్చించి బుకింగ్ మేరకు సీరియల్ గా పంపిణీ జరుగుతుందని.. ఎవరూ ఆందోళన చెందవద్దని నచ్చజెప్పారు. పోలీసుల పహారా నడుమ గ్యాస్ బండలను పంపిణీ చేశారు. చాలా వరకు వినియోగదారులు అగ్రహాం వ్యక్తం చేశారు. బుకింగ్ చేసుకున్న వారికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## కాలువ లో చిక్కుకున్న గోవును రక్షించిన రాణా

(మొదటి పేజీ తరువాయి...)

చివర వరకు ప్రయత్నించి స్థానికుల సహకారంతో తాళ్లను ఉపయోగించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ప్రాణాపాయంలో ఉన్న మూగజీవాన్ని ధైర్య సాహసంతో కాపాడిన రాణాను గ్రామస్తులు ప్రశంసించారు. గ్రామ అభ్యున్నతికి కృషి చేయడమే కాకుండా, కరుణా హృదయంతో గోవు ప్రాణాలు రక్షించిన రాణాను సహాయ బృందాన్ని స్థానికులు, ప్రయాణికులు అభినందించారు. ఈరక్షణ కార్యక్రమంలో కుక్కా లాలు, పోతురాజు రాము, అంజారావు, రావుల సీతయ్య, బండి వెంకయ్య, నల్లగొర్ల నాగేశ్వరరావు, కుక్క శ్రీనివాసరావు, కొలికపోగు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో సీఎం,పొంగులేటి తో కలిసి ప్రచారంలో పాల్గొన్న మట్టా



**సత్తుపల్లి ఏప్రియల్07(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేరళ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో పాల్గొనగా, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారితో ముమ్మర ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎలా కాంగ్రెస్ ను గెలిపించుకున్నారో, అలాగే కేరళ రాష్ట్రంలో కూడా అత్యధిక మెజార్టీ స్థానాలు గెలవాలని ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కారేపల్లి అటవీ రేంజ్ పరిధిలో కలప ట్రాక్టర్ తనిఖీ

(మొదటి పేజీ తరువాయి...)

జాతులకు చెందినదిగా గుర్తించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం. ఈ రకమైన వృక్ష జాతులు అటవీ నిషేధిత జాతుల జాబితా నుండి మినహాయించబడినవి. అయితే ముందస్తుగా అటవీశాఖ అనుమతులు తీసుకొని కారణంగా 10000 రూపాయల జరిమా విధించారు,రవాణా అవుతున్న కలప అటవీ ప్రాంతానికి చెందినది కాదని, పట్టా భూముల్లోని సామాజిక అటవీ జాతులకు చెందినదని నిర్ధారణ కావడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సదరు ట్రాక్టరును విడుదల చేయడం జరిగింది. అటవీ సంపద రక్షణలో భాగంగా అనుమానిత రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ప్రజలు మరియు రవాణాదారులు అటవీ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు. ఈ తనిఖీల్లో ఆయేషా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, ఉష, రమేష్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది

(మొదటి పేజీ తరువాయి...)

సంబంధాలు పెంపొందించు కోవడం ద్వారా దీనిని తగ్గించవచ్చని సూచించారు.నిత్యం నడక,వ్యాయామం, ప్రకృతిలో సమయం గడపడం చాలా అవసరమని, శారీరక దృఢత్వం పెరిగితే మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుందని తెలిపారు. డిప్రెషన్, ఆత్మహత్య ఆలోచనలను తగ్గించడానికి శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవడం కీలకమని, ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా పనులు చేసుకోవడం ద్వారా శారీరక చురుకుదనం పెంపొందించుకోవాలని సూచించారు. కుటుంబాన్ని సక్రమంగా చూసు కోవాలంటే మనం ఆరోగ్యంగా ఉండాలని, రోజుకు కనీసం అరగంట నుండి గంట వరకు వ్యాయామం చేయాలని సూచించారు. ప్రతి రోజూ శ్వాస వ్యాయామాలు, ధ్యానం చేయడం ద్వారా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవచ్చని తెలిపారు. ఫోన్ వినియోగం ప్రస్తుతం చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఒక పెద్ద సమస్యగా మారిందని, మనుషులు ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవసరమైనప్పుడు మాత్రమే ఫోన్ వినియోగించాలని, స్క్రీన్ టైమ్ తగ్గించుకోవాలని సూచించారు. అనవసర ఒత్తిడిని తగ్గించేందుకు అన్ని యాప్ ల నోటిఫికేషన్లు ఆఫ్ చేసుకోవాలని,ముఖ్యమైన పనుల కోసం అవసరమైన సమాచారాన్ని స్వయంగా పొందవచ్చని తెలిపారు. నాణ్యమైన ఆహారాన్ని పరిమిత మోతాదులో తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఉపవాసం ఉండడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే మంచి సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు, శిశు మరణాలు ను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.అదే విధం గా టిబి నిర్మూలనతో పాటు ఇతర ఆరోగ్య కార్యక్రమాల్లో కూడా ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచాలని సూచించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన డాక్టర్లను, ఆర్.ఎం.ఓ, జిఎంసీ సిబ్బంది, నర్సింగ్ అధికారులు, ఎంపీహెచ్ఎస్ (ఎఫ్) ఎంపిహెచ్ ఈఓ, ఆశా కార్యకర్తలు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డిఎంహెచ్ఓ డా. చందూ నాయక్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. వేణుమాధవ్, వైద్య అధికారులు,సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మున్సిపాలిటీ అవినీతిపరులకు ఉచ్చు బిగిస్తుందా...???

(మొదటి పేజీ తరువాయి...)

సెట్ చేస్తాను,అలా వేలు,లక్షలు, కోట్లకు చేరుకున్న ప్రజల సొమ్మును స్వాహా చేశారు. సిబ్బందిలో ఒక టీం గా ఏర్పడి కలెక్షన్స్ ఎక్కువ ఎంత తీసుకొస్తే అంత చక్కగా కూర్చొని,పట్టణ శివారులోని ఓ రెస్టారెంట్ లో కాంట్రాక్ట్ ఉద్యోగుతో సర్వీస్ చేసుకుంటూ ఎంజాయ్ చేశారు. మున్సిపాలిటీలో లంచాలు తీసుకోకుండా ఉన్నవాళ్లను హీనంగా చూడటం, వాళ్ళకు కనీసం ఒక ఉద్యోగిగా గుర్తింపు లేకపోవడం సిగ్గుచేటు. అడ్వర్టైజ్మెంట్స్ లో బిల్లులు సరిగా ఉండవు, యాడ్స్ వేసినప్పుడు పంపకాలతో సరిపెట్టుకునేవారు ప్రభుత్వ ఖజానాకు గండి పెట్టేవారు. డ్రైనేజీ పనులు,టాప్ కనెక్షన్స్, ఇంటి పన్నులు సైతం సొంత డబ్బుల వాడుకున్నారు. లంచాలలో ఆకాశానికి చేరుకున్న ఉద్యోగులు, ఏవో కొన్ని డిపార్ట్మెంట్లు తప్ప మిగిలిన అందరూ కచ్చితంగా ఇరుక్కున్నట్టే. ఏరి, కోరి తెచ్చుకున్న అధికారి కూడా వాళ్లతో చేతులు కలవడం అంటే, నాకు ఏమి కాదు, నన్ను ఎవరు ఏమి చేయలేరు ధీమా తోనే ఉండటం అవివేకం. పాపం పండితే భారతీయుడు లాంటి సినిమాలోనే తండ్రి కొడుకుని శిక్ష వేస్తాడు. అలాంటి వ్యక్తి ఏసీబీలో ఉండటం వీళ్ళందరికీ ఉచ్చు బిగించడం ఖాయం. చార్జిషీట్ దాఖలు చేస్తే, వీళ్ళకి నోటీసులు రావడం ఖాయం,అరెస్టు జరగటం పక్కగా జరుగుతుంది. ఒక్కొక్కరు తినేటప్పుడు ఆనందంగా,ఆహ్లాదకరంగా సంతోషంగా తిన్నారు కానీ ప్రస్తుత పరిస్థితి ఏసీబీ దాడులు జరిగిన తర్వాత రెండు,మూడు రోజులకు ఒకసారి హైదరాబాద్ వెళ్లి మున్సిపల్ హెడ్ ఆఫీస్ నుంచి రికమండేషన్ కోసం మంతనాలు, యాంటి స్పెటరి బెయిల్ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించని వ్యూహాలు. ఒక పని కోసం వెళితే ఎంత ఇస్తావు నేరుగా అడగటం, ఓ ఇంటి నెంబర్ కోసం వెళితే డిపార్ట్మెంట్ వ్యక్తి నేరుగా లక్ష ఇస్తావా,నీ పని అవుతుంది, నీ పని చేస్తాను ఎక్కడైనా చెపితే క్యాన్సిల్ చేసే అధికారం కూడా నాకే ఉంది అని బెదిరించడం, అక్కడ నుంచే ప్రారంభం అయ్యిందా తనిఖీలు, ప్రభుత్వ ఉద్యోగులకు లక్షల్లో జీతాలు ఇస్తున్నా లంచాలు మాత్రం మానరు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే సత్తుపల్లి మున్సిపాలిటీలో లంచాల్లో దిట్ట అనేది తెరకెక్కింది.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి





- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ఆసుపత్రిలో మందుల నిల్వలు సమృద్ధిగా ఉంచాలి**
- **ఖమ్మం వెంకటేశ్వర్ నగర్ అర్బన్ పి.హెచ్.సి. ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, స్థానిక వెంకటేశ్వర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి,ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్, మెడికల్ వార్డ్, టాయిలెట్లు, శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి రిజిస్టర్లన్నింటినీ స్వయంగా పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ పరీక్షలు,డయాగ్నస్టిక్ హబ్ సేవల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని పరీక్షల రిపోర్ట్ లను వీలైనంత త్వరగా రోగులకు అందించాలని ఆదేశించారు.రోగులకు సమయానికి సరైన చికిత్స అందించడంతో పాటు అవసరమైన అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.జిల్లాలోని ప్రతి పి.హెచ్.సి., అర్బన్ పి.హెచ్.సి. లలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది వివరాలను సమగ్రంగా సమర్పించాలని, ప్రతి కేంద్రంలో మంజూరు చేసిన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని, ఈ నివేదిక ఆధారంగా జిల్లాలో సిబ్బంది ఎక్కడ తక్కువగా ఉన్నారో గుర్తించి తక్షణమే సరి చేయడానికి అవకాశం ఉంటుందని, డిప్యూటేషన్ పై పనిచేస్తున్న సిబ్బంది సంఖ్యను కూడా ఖచ్చితంగా ధృవీకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఏఓ డాక్టర్ మోత్యను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్యాధికారిణి ఐ.దేవి శ్రీ, నర్సింగ్ అధికారిణి సయ్యద్ షమీమ్,ఫార్మసిస్ట్ ఎస్.కే. ముద స స్సర్, స ంబ ంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని సస్పెన్షన్



**కల్లూరు ఏప్రిల్ 07: ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం అంబేద్కర్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాల యందు హిందీ ఉపాధ్యాయినిగా పనిచేయుచున్న మొగిలి రఘును జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాల విధుల నుండి సస్పెన్షన్ చేసినారు. పూర్తి వివరాల్లోకెళ్తే అంబేద్కర్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాల యందు హిందీ ఉపాధ్యాయినిగా పనిచేయుచున్న మొగిలి రఘు ప్రతిరోజు పాఠశాలకు మద్యం సేవించి హాజరు కావడం అటు తదుపరి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించకుండా నిర్లక్ష్యం ధోరణితో పాఠశాల పనివేళల్లో దగ్గరలో ఉన్న మద్యం దుకాణానికి వెళ్లి మద్యం సేవించి రావడం నిత్య కృత్యమైనది. ఈ పాఠశాల యందు గత రెండు సంవత్సరాలుగా ఇదేవిధంగా కొనసాగుతూ ఉండడంతో మండల విద్యాశాఖ అధికారులు అనేకసార్లు తల్లిదండ్రుల ఫిర్యాదులతో పాఠశాలకు వచ్చి ఎంక్వయిరీ చేసి మిగిలిన ఉపాధ్యాయులను విద్యార్థులను ఎంక్వయిరీ చేయగా ఆ పాఠశాలలో విధులలో జాయిన్ అయిన దగ్గర్నుంచి నేటి వరకు ఏ రోజు కూడా పాఠ్యాంశాలు బోధించడం లేదని ఇట్టి విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుని ద్వారా అనేకసార్లు హెచ్చరించినప్పటికీ మార్పు రాకపోగా విద్యార్థులను ఉపాధ్యాయులు దూషిస్తూ నా ఇష్టం వచ్చినట్లు నేను చేస్తా మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడేవాడు. ఈ విషయంలో తల్లిదండ్రుల ద్వారా సమాచారం అందుకున్న స్థానిక ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఇట్టి విషయంపై అనేకసార్లు వార్తలు ప్రచురించి ఉన్నారు. మీడియాలో కథనాలకు స్పందించిన మండల విద్యాశాఖ అధికారి పాఠశాలకు వచ్చి తల్లిదండ్రులను విద్యార్థులను పాఠశాల పరిసర ప్రజలను విచారించగా ఈ ఉపాధ్యాయుని వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని ఇట్టి ఉపాధ్యాయుడు మా పాఠశాలలో విద్యను బోధించకుండా పాఠశాలకు గైర్హాజరు కావడం పట్ల విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని తెలిపిన మేరకు గత నవంబర్లో మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి.నివేదిత సంపూర్ణమైన నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పించి ఉన్నారు. దీనిపై తగు విచారణ జరిపిన జిల్లా విద్యాశాఖ అధికారి మొగలి. రఘు ను సస్పెండ్ చేస్తూ ఆర్ సి నెంబర్. 7991/ ఏ4/ఈ ఎఫ్ ఎస్ టి/2026, తేదీ 06.04.2026ద్వారా ఉత్తర్వులు విడుదల చేశారు. ఇట్టి విషయమై మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించగా అట్టి ఉత్తర్వులు పాఠశాలకు అందించినట్లు తెలిపి ఉన్నారు. ఈ ఉపాధ్యాయునిపై తక్షణమే ప్రభుత్వ పరంగా శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు గైకొని ఈ పాఠశాల నుండి మండలం నుండి బదిలీ చేసి చర్యలు చేపట్టవలసిందిగా స్థానిక ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఇంత నష్టం వాటిల్లుతున్నప్పటికీ సదరు ఉపాధ్యాయిని కాపాడుకొనుటకు ఒక ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుని వెనకేసుకుని రావడం తెర వెనుక రాజకీయ నాయకుల అండదండలు పొందాలని పోరాటం శోచనీయం ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులను మంచిగా విధులు నిర్వహించేటట్లుగా ప్రోత్సహించాలి కానీ ఇలాంటి తప్పుడు ఉపాధ్యాయులు రావడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సమయపాలన పాటించేందుకే బయోమెట్రిక్ హాజరు విధానం

- పట్టణ పరిశుభ్రత విషయంలో రాజీపడేది లేదు
- బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ మధిర పట్టణ పరిశుభ్రత విషయంలో రాజీపడేది లేదని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు.మంగళవారం ఉదయం 5 గంటలకి పాశుద్ధ కార్మికుల బయోమెట్రిక్ విధానాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు.మధిర మున్సిపాలిటీలలో పారిశుధ్య, ఇతర సిబ్బంది హాజరును పకడ్బందీగా నమోదు చేసేందుకు,అవినీతిని అరికట్టేందుకు,సమయపాలన పాటించేందుకు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయటం జరిగిందని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు విధానంలో ఉదయం,సాయంత్రం రెండు పూటలా పారిశుద్ధ కార్మికుల వేలిముద్ర ద్వారా హాజరును రికార్డ్ చేస్తుంది..అలాగే వారి జీతాలతో అనుసంధానించబడి ఉంటుంది అని అన్నారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకే పారిశుధ్య కార్మికులు,అధికారులు నిరంతరం కృషి వెయ్యాలి అని అన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం




**కారేపల్లి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలోని విశ్వనాధపల్లి సెక్టార్ లోని లింగం బంజర, బాగ్యనగర్ తండా సెక్టార్ పోలంపల్లి, పోలంపల్లి కాలని అంగన్ వాడీ కేంద్రాలలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్పెషల్ గ్రోత్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఎం , ఎం ఏ ఎం లో వున్న 'పిల్లల తల్లులకు బాలామృతం ప్లస్ ఏవిదంగా పెట్టాలి, ఇంకా వారు ఇంటి వద్ద పెట్టే ఆహారం గురించి తెలియ పరచడం జరిగింది. ప్రతి తల్లికి వారి బిడ్డ యొక్క బరువు ఎత్తు గురించి తిలియ పరచడం జరిగింది.ఈ కార్యక్రమానికిసర్పంచ్ ఇస్లావత్ రాజు, సెక్టార్ సూపర్వైజర్ జి. రాధమ్మ, గ్రామ సెక్రెటరీ నాగలక్ష్మి అంగన్వాడి టీచర్ సుమలత, విజయ్ కుమారి, సూపర్ వైజరు పి.మాలతి కుమారి, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ రమేష్, అంగన్వాడి టీచర్ వెంకట లక్ష్మి, అనంతలక్ష్మి,విఓ సభ్యులు తల్లులు పాల్గొన్నారు.సామ్యా తండా, గాజుల తండా అంగన్ వాడీ కేంద్రాలలో సర్పంచ్ హీరాలాల్ పాల్గొన్నారు.సామ్యాతండా అంగన్వాడి టీచర్ ప్రేమలత,గాజులతండా అంగనవాడి టీచర్ హైమావతి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించకపోతే సంత నిర్వహణ జరగదు

- గ్రామపంచాయతీ కార్యదర్శి

**కారేపల్లి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:** గ్రామపంచాయతీకి పన్ను చెల్లించకపోతే సంత నిర్వహణ జరిపించమని పంచాయతీ కార్యదర్శి నెహ్రూ మంగళవారం విలేకరులతో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర పశువుల సంత గత కొన్ని సంవత్సరాలుగా దేవదాయ శాఖ ఆధీనంలో నడుచుచున్నది. దేవదాయ శాఖ వారు గ్రామపంచాయతీ వారికి 15% పన్ను గత పదేళ్ల నుండి చెల్లించాల్సి ఉంది. ఇట్టి విషయమై దేవాదాయ శాఖ వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ పాలకవర్గం ఇటీవల కాలంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అయినాను వారు గ్రామపంచాయతీకి పన్ను చెల్లించనందున ఈనెల 12వ తారీకు నుంచి నడిచే సంతలను పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుంది మండల ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అమ్మకదారులు, కొనుగోలుదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించగలరని ఆయన పేర్కొన్నారు.

## ఈనెల 23 నుండి ఆశా ల నిర్వధిక సమ్మెను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు పిలుపు..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నెలకు 18 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 23 నుండి ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె ను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోటరామాంజనేయులు ఆశాలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆశా డే సందర్భంగా ఎంవి పాలెం లో ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి నాటి పీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో పాదయాత్ర చేస్తున్నప్పుడు సమ్మె చేస్తున్న ఆశాల సమ్మె శిబిరాలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నెలకు 18 వేల రూపాయలను నిర్దిష్ట వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఆశాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. నిర్దిష్ట వేతనం ఆశాలకు అవసరం లేదని కనీస వేతనం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.. కనీస వేతనంలో పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు ఉంటాయని నిర్దిష్ట వేతనంలో అటువంటి ఏమీ ఉండమన్నారు.. కనీస వేతనం వస్తే ఆశాలు కనీసం కాంట్రాక్టు ఉద్యోగులుగానైనా మారతారని తాము భావిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంతో పాటు పదిలక్షల హెల్త్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్లను ప్రభుత్వమే చేయించి ఇవ్వాలని అనే సందర్భంగా డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 14వ తేదీన అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం , ఈనెల 20వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలన్నారు . ఈనెల 23 నుండి జరగబోయే నిరవధిక సమ్మెకు జిల్లాలో ఉన్నా అన్ని పీహెచ్సీల నుండి అధిక సంఖ్యలో ఆశాలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదెల లక్ష్మీనారాయణ , తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి ),జిల్లా కన్వీనర్ ఓరుగంటి శ్రావణి, కో కన్వీనర్ కళావతి , నాయకురాలు ఝాన్సీ రాణి, అరుణకుమారి, జయమ్మ, ఆదిలక్ష్మి, శారదా, శ్రీ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ని కలిసిన నాయకులు



**కామేపల్లి ప్రజా జ్యోతి** కామేపల్లి సిపిఎం రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఖమ్మం జిల్లా కలెక్టర్ గారిని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. మద్దులపల్లి ఊట్కూర్ కామేపల్లి గోపాలపురం జాస్తిపల్లి రెవెన్యూ పరిధిలో గల గ్రామాలకు సంబంధించిన రైతులు తాత తల్లిదండ్రుల నుండి వ్యవసాయం చేస్తున్న భూములకు పట్టాలి ఇవ్వకుండా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని కొంతమందికి 185 . 128 . 533 సర్వే నంబర్లు అదే సర్వే నెంబర్లు కొంతమందికి పట్టాలు చేసి కొంతమందికి పట్టాలు చేయకుండా ఉండడం ఇది బాధాకరమని వారు తెలియపరిచారు ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని సుమారు 200 ఎకరాల భూములు పట్టాలు కావాల్సి ఉన్న గిరిజన గిరిజనేతలు చాలామంది రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కామేపల్లి రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారికి ఇట్టి విషయం ద్వారా తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు లావుడియా బాక్సింగ్ రైతులు ఆజ్మీర రాందాస్ రౌడీ ఆ కిషన్ రాజు ఉపేందర్ పాల్గొన్నారు.

## 108 పని తీరు పరిశీలన



**నేలకొండపల్లి, ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :**స్థానిక ప్రభుత్వ హస్పిటల్ వద్దనున్న 108 వాహానం అంబులెన్స్ ను మంగళవారం జీవీకే ఈఎంఆర్ ఐ గ్రీన్ హెల్త్ (జీవీకే ఈయంఆర్ఎ ) పనితీరు ను ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీర్దున్ పరిశీలించారు. అంబులెన్స్ లో ఉన్న వాస్తవమైన పరికరాల పని తీరు, మందుల సంఖ్య, గడువు తేది, వాటి నిర్వహాణ రికార్డుల గురించి తనీఖీ చేశారు. 108 సర్వీస్ల గురించి సమగ్ర వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ కేంద్ర కార్యాలయం ఆడిటర్ ఫకీర్ దాసు, జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, నేలకొండపల్లి టెక్నిషియన్ ఈయంటీ పుష్ప, పైలెట్ పాలడుగు రామకృష్ణ పాల్గొన్నారు.

## మండలంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి స్థాయిలో నిర్మించాలి

- ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ వెంకటేశ్వర్లు



**కారేపల్లి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి :**సింగరేణి మండలంలోని 41 గ్రామపంచాయతీలలో పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ ల పై ఉందని, మండల అధికారులు అన్నారు. దీనిపై మండలంలో పూర్తి స్థాయిలో సర్వే జరిపి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అవసరం ఉందని మండల ఎంపీడీవో ఎం శ్రీనివాస్ రావు, తాసిల్దార్ వి.వెంకటేశ్వరరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల చివరి కల్లా మండలంలో 500 పైగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయించాలని, వారి ఇంటి నిర్మాణ పనులు జరిపేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో మరో 47 ఇండ్ల పనులు నిలిచిపోయాయని వాటిని పూర్తి చేయించేలా చూడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లు నాగేంద్రబాబు, స్వప్న పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆఫీస్ పై వైసీపీ దాడిని ఖండన

- వడ్డెం విజయ్ టిడిపి నగర కమిటీ ఖమ్మం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకు ఏబీఎన్ ఆఫీసుపై దాడి చేయటం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ ఖమ్మం హడాహాక్ కమిటీ సభ్యులు వడ్డెం.విజయ్ ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు నిజాలను నిర్భయంగా రాసే న్యూస్ పేపర్ల పై జర్నలిస్ట్ లపై వైసీపీ రౌడీమూకలు దాడి చేయటం సబబు కాదని గతంలో ఈనాడు సంస్థ లపై కూడ దాడి చేసారని ఇలాంటి చర్యలు వైసీపీ అల్లరి మూకలు మానుకోవాలని లేదంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసారుమరియు ఇలాంటి సంఘటనలు మరల పునరావతం కావద్దని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు నిజాలు నిబ్బరంగా తెలియజేసే జర్నలిస్టులకు అండగా ఉంటుందని తెలియజేశారు.

## కల్లూరు అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ఎంపీకి విన్నపం

- ఎంపీ ని కలిసిన కల్లూరు చైర్మన్ కౌన్సిలర్



**కల్లూరు ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిని కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, 15వ వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. కల్లూరు అభివృద్ధికి నిధులు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు కాంగ్రెస్ నాయకులు ధారావత్ రవి, మేక సాంబ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఋణాలలో అక్రమాల నిగ్గు తేల్చాలి

- విచారణ పేరుతో కాల యాపన సరికాదు.
- అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి.
- డ్వాక్రా మహిళల సమస్యలపై ఐద్వా సర్వే.



**కారేపల్లి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం విజేత మండల మహిళా సమాఖ్య పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇచ్చిన ఋణాలలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి లు డిమాండ్ చేశారు. సింగరేణి మండల పరిధిలోని గ్రామాల్లో డ్వాక్రా మహిళల సమస్యలపై ఐద్వా మంగళవారం సర్వే నిర్వహించింది. డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉన్న మహిళలకు తెలియకుండానే స్త్రీనిధి, లింకేజీ రుణాలు రూ. లక్షలను విజేత మండల సమాఖ్య లోని వివిధ స్థాయి సిబ్బంది కాజేశారని సర్వేలో బాధిత మహిళలు తెల్పినట్లు ఐద్వా నేతలు తెలిపారు. మొట్లగూడెంలో వినాయక్, స్వరాజ్ గ్రూపులతో పాటు ఇతర గ్రామాలలోని గ్రూపులో గ్రామంతో సంబంధం లేనివారి పేర్లను చేర్పించి, గ్రామ దీపిక(బుక్ కీపర్), వెలుగు సీసీ, సిబ్బంది, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ లక్షల రూపాయల అవినీతి పాల్పడ్డట్టు తమ సర్వేలో మహిళలు తెలిపారన్నారు. ఋణాలతో సంబంధం లేని మహిళల పేర్లతో బ్యాంకులో బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేసి వారిని ఒత్తిడికి గురి చేస్తున్నారని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అక్రమాలపై ఉన్నత అధికారులు విచారణ పేరుతో ఆఫీస్ చుట్టూ తిప్పుకోవడం తప్ప సమస్య పరిష్కారం కావటం లేదని వారు ఆరోపించారు. సింగరేణి మండలంలో మహిళ స్వయం సహాయక సంఘాల రుణాలలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవటంలో జాప్యం జరుగుతుందని ఇది సహించరానిదని ఐద్వా నేతలు అన్నారు. తప్పుడు గ్రూపును తయారు చేయడం, గ్రామానికి సంబంధం లేని సభ్యులను గ్రూపులో ఉంచటం, గ్రామ సమాఖ్య సభ్యులకు తెలియకుండా తీర్మానాలను చేయడం లాంటి అక్రమచర్యలు స్పష్టంగా కనపడుతున్నా విచారణ, రికవరీలు పేరుతో అక్రమార్కులపై చర్యలకు కాలయాపన చేయడం సరికాదన్నారు. జిల్లా పిడి, ఇతర జిల్లా అధికారులు వెంటనే స్పందించి అక్రమాలను అరికట్టాలన్నారు. ఐద్వా చేపట్టిన సర్వేలో మండల వ్యాప్తంగా వెలుగు లోకి వచ్చిన అంశాలపై బాధిత మహిళలను సమీకరించి ఆందోళన చేస్తామని ఐద్వా నేతలు హెచ్చరించారు.

## జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించేలా కృషి చేయండి

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి డబ్ల్యూజేఐ వినతి
- ఖచ్చితంగా కేంద్రంతో మాట్లాడి పునరుద్ధరణకు కృషి చేస్తానని హామీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**కరోనా సమయంలో నిలిపి వేసిన జర్నలిస్టుల రైల్వే ప్రయాణ రాయితీలను (రైల్వే కన్సెషన్) పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని కోరుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆయన జర్నలిస్టుల రైల్వే పాసుల సమస్య తన దృష్టిలో వుందన్నారు. ఖచ్చితంగా సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, జిల్లా కోకన్వీనర్లు అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర,ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు కేంద్రం రైల్వే ప్రయాణ రాయితీ పాసులను పునరుద్ధరించక పోవడం వల్ల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు దశాబ్దాలుగా అందుబాటులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీలను కరోనా మహమ్మారి వ్యాప్తి సమయంలో కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపి వేసిందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో పరిస్థితులు చక్కబడి, రైల్వే సేవలు పూర్తి స్థాయిలో పునరుద్ధరించబడినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలను మాత్రం ఇంకా పునరుద్ధరించ లేదని ఎంపీ రఘురాం రెడ్డి దృష్టికి తెచ్చారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా గతంలో రాయితీలను పునరుద్ధరించాలని సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్ర స్థాయిలో వార్తల సేకరణ కోసం జర్నలిస్టులు నిరంతరం ప్రయాణాలు చేయాల్సి ఉంటుందని, ముఖ్యంగా గ్రామీణ మరియు జిల్లా స్థాయి జర్నలిస్టులకు ఈ రాయితీ ఎంతో ఆర్థిక భరోసానిచ్చేదని, పాసులు నిలిపి వేయడం వల్ల జర్నలిస్టులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపారు.

## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

- 15 వేల జరిమానా
- ఎస్సై బైరు గోపి.




**కారేపల్లి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:** లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకు వృద్ధురాలిని హత్య చేసిన నిందితుడుఅదెర్ల ఉపేందర్ (54 సం.)కు యావజ్జీవ కారాగార శిక్ష, 15 వేల రూపాయలు జరిమానా విధిస్తూ రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ వెంపటి అపర్ణ తీర్పు వెల్లడించారని కారేపల్లి గోపి మంగళవారం విలేకరులతో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2021 ఏప్రిల్ 21న ఓ వృద్ధురాలిని దారుణంగా హత్య చేసిశరీర భాగాలను ముక్కలుగా చేసి రైలు పట్టాలపై పడవేసిన ఘటన కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కారేపల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన ఆదెర్ల ఉపేందర్ అనే వ్యక్తి భజ్యాతండాకు చెందిన అజ్మీరా నాజి(70) అనే వృద్ధురాలిని లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకు తన ఇంటి వద్దనే హత్య చేశాడు. కాళ్లు, చేతులు, తలను మొండెం నుంచి వేరు చేసి బస్తాలో వేసుకుని మరో యువకుడి సాయంతో తరలించేందుకు ప్రయత్నించాడు. యువకుడు ఆ బస్తా గురించి అడగ్గా అది అడవి పంది అని, దుర్వాసన వస్తుండటంతో అటవీ అధికారులు చూస్తే కేసు అవుతుందని బయట పడవేస్తున్నానని నమ్మబలికి ఆ యువకుడి సాయంతో మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం తిర్లాపురం రైల్వే ట్రాక్ పై పడవేశారు. అయితే ఉపేందర్ మాటలతో అనుమానం వచ్చిన సదరు యువకుడు మూట విప్పి చూడగా అందులో మొండెం కనిపించింది, దీంతో భయాందోళనలకు గురైన సదరు యువకుడు కారేపల్లి పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు ఉపేందర్ ను పట్టుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా తాను లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకే హత్య చేశానని, శవాన్ని మాయం చేసేందుకే ఇలా చేశానని పోలీసుల ఎదుట ఒప్పుకున్నట్లు తెలిపారు.కేసు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించినవారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, (ప్రస్తుతం రిటైర్డ్) అప్పటి విచారణ అధికారలు ఇన్స్పెక్టర్లు పి.సురేష్, శ్రీనివాసులు, ఆరిఫ్ అలీఖాన్, అదనపు ప్రభుత్వ న్యాయవాదిP. స్వప్న,కోర్టు డ్యూటీ ఆఫీసర్/హెడ్ కానిస్టేబుల్ T. వెంకటేశ్వరరావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (SI)) యూసఫ్ (హోంగార్డ్) తదితరులు పాల్గొన్నారని ఎస్సై బైరు గోపి పేర్కొన్నారు.

# గొప్ప మనసును చాటుకున్న పూర్వ విద్యార్థులు





**ఎర్రుపాలెం ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:** దివంగత స్నేహితురాలి జ్ఞాపకార్థం పాఠశాలలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసి స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడమే కాదు, కష్టాల్లోనూ, జ్ఞాపకాల్లోనూ తోడుండటమని జడ్పీహెచ్ఎస్ రామన్నపాలెం పాఠశాల 2015-16 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు నిరూపించారు. ఇటీవల అకాల మరణం చెందిన తమ తోటి స్నేహితురాలు కుంటం శాంతి కుమారి జ్ఞాపకార్థం వారు పాఠశాలకు స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు.తమతో పాటు చదువుకున్న ఆమెను స్మరించుకుంటూ, పాఠశాల విద్యార్థుల ఆరోగ్య ప్రయోజనం కోసం నీటి నిల్వ ట్యాంకును ఏర్పాటు చేశారు.ఈ వాటర్ ప్లాంట్‌ను పాఠశాల ఉపాధ్యాయులు మరియు శాంతి కుమారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు.ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, చదువుకున్న పాఠశాలను మరియు తోటి స్నేహితులను మరువకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. శాంతి కుమారి మా మధ్య లేకపోయినా, ఈ వాటర్ ప్లాంట్ రూపంలో ఆమె జ్ఞాపకం ఎప్పటికీ సజీవంగా ఉంటుంది అని, అదేవిధంగా తమ స్నేహితురాలి పేరు మీద గత వారంలో అన్నదానం కూడా చేయడం జరిగింది అని,తమ బ్యాచ్ అందరి తరపున ఇప్పటినుండి ప్రతి సంవత్సరం పదవ తరగతిలో మొదటి మరియు రెండవ ర్యాంక్ స్టూడెంట్స్ కి తమవంతుగా ప్రైజ్ మనీ ఇస్తాము అని ఆమె స్నేహితులు భావోద్వేగంతో తెలిపారు.

# ఎంపీ చేతుల మీదుగా సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- సింగరేణి మండల లబ్ధిదారులకు అందజేత.



**కారేపల్లి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని లబ్ధిదారులకు ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి చేతుల మీదుగా సుమారు 36 మందికి 8 లక్షల 81 వెయ్యి ఐదు వందల రూపాయల చెక్కులు మంగళవారం ఖమ్మం ఎంపీ కార్యాలయ ప్రాంగణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సింగరేణి మండల ప్రజలకు ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు వారి గ్రామ అభివృద్ధికి ఎంపీకి దరఖాస్తులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు,అజ్మీరా నరేష్,సర్పంచ్ లు అజ్మీరా ఉమా నరేష్,వడ్డే సులోచన రంగా రావు, మోతీ వీరస్వామి,ధారావత్ వెంకటేశ్వర్లు, గూగులోతు కృష్ణవేణి వీర బాబు,దండు ప్రవీణ్,ఉండం రాఘవులు,దరావత్ హేమలత, గూగులోతు వర లక్ష్మీ,కొమ్ము భద్రం,బానోత్ రూపలా,పొడుగు పెంటయ్య.వార్డ్ మెంబర్ ఆదేర్ల అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు పాటి నర్సయ్య, తోగర శ్రీను, జర్పుల ధోనీ నాయక్,ఈసం లక్ష్మీ నర్సు,హర్ష నాయక్,నరేష్,బద్దె నాయక్,రవీందర్ రెడ్డి, రెడ్డబోయిన జగ్గయ్య, గుంపిడి నాగేశ్వరావు,తధితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు వేసవి సెలవుల్లో వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మధ్యాహ్న భోజన (వంట) కార్మికులకు వేసవి సెలవుల్లో వేతన ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ డిమాండ్ ఎర్రుపాలెం మండల కేంద్రం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సిఐటియు అనుబంధ సంఘం మధ్యాహ్న భోజన కార్మికుల చింతిరాల దేవకరణ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సదర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట కార్మికులు వేలాది మంది గత 24 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనం ఇస్తూ ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీసం వేసవి సెలవుల్లో కూడా వేతన ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. సుదీర్ఘ కాలంగా వంట కార్మికుల యొక్క సమస్యలు పరిష్కారంచేటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. అనేక పోరాటాల ఫలితంగా వంట కార్మికులకు వెయ్యి నుండి రెండు వేల వేతనం సాధించుకోవటం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే వంట కార్మికులకు 10వేల వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేసారు. వంట కార్మికులకు సామాజిక భద్రత కల్పించే పిఎఫ్, ఈ.ఎస్.ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా పథకం వర్తింప చేయాలని, గతంలో అల్పాహారం చేసిన బిల్లులు, పారితోషిక బకాయిలను సత్వరం చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన వంట కార్మికులకు కోడి గుడ్లను, నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. విజయ, లక్ష్మి, శాంత కుమారి పార్వతి, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవలో కాటేపల్లి రజనీకాంత్ ఔన్నత్యం

- అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవం ఎన్నిక



**కల్లూరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ఎన్నో సేవా కార్యక్రమాలు పాల్గొని అయ్యప్ప స్వాములకు సహాయ సహకారాలు అందించిన కల్లూరు మండల యువ నాయకులు కాటేపల్లి రజినికాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు గోపాలపురంలో జరిగాయి, రాష్ట్ర పి ఆర్ ఓ జనగామ తిరుపతి ఎన్నికల అధికారిగా, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుండాగాని ఉప్పలయ్య పరిశీలకులుగా వ్యవహరించారు. రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు, జోనల్ సెక్రటరీ ఇస్లావత్ నగేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కల్లూరు మండల యువ నాయకులు కాటేపల్లి రజనీకాంత్ కు ఈ పదవి దక్కడం తో కల్లూరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కమిటీ మరియు పాలకమండలి వివరాలు అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్, ఉపాధ్యక్షులు లంకా అప్పలనాయుడు, కార్యదర్శి చిర్రా రవి, కోశాధికారి ఆళ్ల వెంకటేశ్వరరావు, కమిటీ మరో 11 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాటేపల్లి మాట్లాడుతూ ఈ పదవి అయ్యప్ప స్వామి దయవల్ల లభించిందని తూచా తప్పకుండా అందరికీ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ పదవి బాధ్యత అప్పగించిన కేంద్ర రాష్ట్ర జిల్లా నాయకులకు కమిటీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సండ్ర మాటలు అవాస్తవాలు

- ప్రెస్ మీట్ లో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు



**వేంసూరు ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం భరణిపాడు గ్రామంలో బాబు జగజీవన్ విగ్రహం ప్రారంభం రోజున ప్రెస్ మీట్ పెట్టి అవాస్తవాలను ప్రచారం చేసిన మాజీ యమ్ యల్ ఏ సండ్ర వెంకట వీరయ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు యమ్ ఎల్ ఏ మట్టా రాగమయి దయానంద్ గెలిచిన దగ్గర నుంచి ఈరోజు వరకు చేస్తు వస్తున్న అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అభిరుద్ది చూసి ఓర్వ లేక చవాకులు పేలుతున్న సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి నియోజకవర్గానికి చేసింది ఏమిలేదని ప్రస్తుతం ప్రజలకు మంచి పాలన జరుగుతుంది అందిన నిధులు,రైతు భరోసా,రైతు భీమా,సన్న ధాన్యం బోనస్, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు వాటి లెక్కలతో సాహా ప్రెస్ మీట్ లో తెలియపరచటం జరిగింది.

# హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గంగోత్రి

- సహాయం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబం
- 20000 రూపాయలు సహాయం చేసిన ఫ్రెండ్స్ యాత్



**వేంసూర్ ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి** వేంసూర్ మండలంలో భరణిపాడు గ్రామానికి చెందిన పరసా నాగరాజు రాధా వాళ్ళ పెద్ద కుమార్తె గంగోత్రి ప్రస్తుతం హైదరాబాద్ హాస్పిటల్ చికిత్స పొందుతుంది ఇటీవల అనారోగ్యానికి గురైన గంగోత్రిని ఖమ్మం ఆస్పత్రికి తరలించగా అక్కడి నుండి అత్యంత మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ హాస్పిటల్ తీసుకెళ్లారు అక్కడ ఒక ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స కొనసాగుతుండగా వారు పేదవారు కావటం వైద్య ఖర్చులు ఎక్కువ అవటం తో మెరుగైన వైద్య అవసరం ఉండగా వారు నిరుపేదలు కావడంతో ప్రస్తుతం గాంధీ ఆసుపత్రి లో ఉండి సహాయం కోరుతున్నారు ఈ విషయం గుర్తించిన భరణిపాడు గ్రామంలో ఫ్రెండ్స్ యాత్ వారు 20000 రూపాయలు వరకు సహాయం అందించారు అంతేగాక గ్రామంలో చాలా మంది వరకు సహాయం చేయడానికి సిద్ధపడుతున్నారు మరి మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్ ఉండగా ప్రభుత్వాలు చిన్నారి వైద్యం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆమెకు మంచి వైద్యం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఏప్రిల్ 11న నిర్వహించు జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 11న ఉదయం గం.10-00 లకు ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలంకరణ నిర్వహించనున్నట్లు, ఇట్టి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకులు,ప్రతినిధులు,ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.